# రైతాంగం కోసం ఆమ్ ఆద్మీ పార్టీ మేనిఫెస్టో

## రైతు ఆత్మహత్యలకు స్వస్తి - రాష్ట్ర వ్యవసాయ పునరుద్ధరణకు నాంది!



"వ్యవసాయం దండగ" అన్న తెలుగుదేశం ప్రభుత్వంలోను, "మాది రైతు రాజ్యం" అన్న కాంగ్రెస్ ప్రభుత్వంలోను, మన రాష్ట్రం రైతు ఆత్మహత్యల కేంద్రంగా దేశం మొత్తంలో, రెండవ స్థానంలో ఉంది. ప్రతి సంవత్సరం 2500 మంది రైతులు ఆత్మహత్యచేసుకోవడం, మన తెలుగు ప్రజలందరూ సిగ్గు పడవలసిన విషయం. దీనికి కారణం నూటికి నూరు పాళ్ళు ప్రభుత్వం, వ్యవసాయ రంగాన్ని, రైతాంగం యొక్క సమస్యలని నిర్లక్ష్యం చెయ్యడమే.

తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రెండు ప్రాంతాలలో వ్యవసాయ కుటుంబాలు తీవ్ర సంక్షోభం లో ఉన్నాయి. అప్పులు మరియు నష్టాల ఊబిలో కూరుకుని పోయి ఉన్నాయి. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి మరింత మద్దతు యివ్వాలని, సమస్యలను సమగ్రంగా, సమూలంగా  పరిష్కరించే చిత్తశుద్ధి చూపాలని గ్రామీణ సమాజం కోరుకుంటున్నది. అందుకే సామాన్యులకోసం ఏర్పడ్డ ఆమ్ ఆద్మీ పార్టీ, వ్యవసాయదారుల కోసం ఈ మేనిఫెస్టోను విడుదల చేస్తున్నది. రాష్ట్ర స్థాయిలోనూ, జాతీయ పార్టీగా అన్ని రాష్ట్రాలలోను ఈ మానిఫెస్టో ను అమలు చేసేందుకు పూనుకుంటాం.

# 1.రైతులకు సుస్థిర ఆదాయాలు అందిస్తాం

- **ఆదాయభద్రతా వ్యవస్థ:** వ్యవసాయ కుటుంబానికి సంవత్సరానికి కనీసం లక్ష రూపాయల ఆదాయం వచ్చేలా (వ్యవసాయం,అనుబంధ రంగాల ద్వారా) అన్ని వ్యవసాయ కుటుంబాలకు ఆదాయ భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేస్తాం.
- **రైతుల ఆదాయ కమిషన్:** వ్యవసాయ కుటుంబాలకు కనీస ఆదాయాలు కల్పించేలా, శాశ్వత ప్రాతిపదికను ప్రవేశపెట్టి, అమలుపరచడం కోసం, చట్ట బద్ధ ఆదాయ కమీషన్ ఏర్పాటు చేస్తాం .
- **రాష్ట్ర స్థాయి వ్యవసాయ ఖర్చులు, ధరల కమీషన్** ఏర్పాటు చేస్తాం. వ్యవసాయోత్పత్తులకు కనీస ధర గిట్టుబాటు కల్పిస్తాము.
- **25 పంటలకి కనీస మద్దతు ధరలు:** కేవలం వరికి మాత్రమే కాకుండా తృణ ధాన్యాలు, పప్పు ధాన్యాలు, చిరు ధాన్యాలు, నూనె గింజలు తదితర 25 పంటలకు, స్వామినాథన్ సిఫారసుల ప్రకారం కనీస మద్దతు ధరలు అందిస్తాము. వర్షాధారిత ఆహార పంటలకు ప్రత్యేక మద్దతు అందిస్తాము.
- **ధర గ్యారంటీ వ్యవస్థ:** రైతులందరూ కనీస మద్దతు ధరలు పొందేలా, గ్యారంటీ వ్యవస్థ ఏర్పాటు చేస్తాం. కనీస మద్దతు ధరల కంటే మార్కెట్ లో ధరలు తక్కువకు పడిపోయినప్పుడు, ప్రభుత్వం మార్కెట్ లో జోక్యం చేసుకుని. రైతులు నష్ట పోకుండా ఆ తేడాని నగదు రూపంలో చెల్లిస్తాము.
- **పంట బీమా:** కౌలు రైతులు, మహిళా రైతులతో సహా వాస్తవ సాగుదారులందరికీ, బ్యాంకు ఋణాలతో సంబంధం లేకుండా పంటల బీమా సౌకర్యం కల్పిస్తాము.
- **ప్రకృతి వైపరీత్యాల** సందర్భంగా నష్ట పోయిన రైతులకు హూడా కమిటీ సిఫారసుల ప్రకారం ఎకరానికి, 10 వేల రూపాయల నష్ట పరిహారం చెల్లిస్తాం. ఈ పరిహారం పంట నష్ట పోయిన 3 నెలల లోపు అందజేస్తాము.
- **గ్రామీణ పరిశ్రమలు:** వ్యవసాయ ఆధారిత ప్రాసెసింగ్ పరిశ్రమలు, విలువ జోడింపు, వ్యవసాయ ఉపకరణాల ఉత్పత్తి, వ్యవసాయ రంగ సేవలు, వ్యవసాయ రంగంలో ఉన్న వారికి అందేలా గ్రామీణ పరిశ్రమలను నెలకొల్పుతాం.
- **రాష్ట్ర వ్యవసాయ అభివృద్ధి బోర్డును** 1000 కోట్ల రూపాయల మూల నిధితో నెలకొల్పుతాం. జాతీయ పాడి పరిశ్రమాభివృద్ధి బోర్డు లాగానే ఈ బోర్డు కూడా రైతుల సహకార సంఘాలను, పంటల వారీ సంఘాలను ఏర్పాటు చేసి వాటి ఆధ్వర్యం లో నిల్వ, ప్రాసెసింగ్, మార్కెటింగ్ ఇతరత్రా సేవలను అందిస్తాము.
- **మౌలిక సదుపాయాలు:** నిల్వ, రవాణా, ప్రాసెసింగ్, మార్కెటింగ్ అవసరాల కోసం మౌలిక సదుపాయాలను, సౌకర్యాలను అభివృద్ధి చేస్తాం.

# 2. వ్యవసాయదారులందరికీ అండగా మా ప్రభుత్వం నిలబడుతుంది

- **ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్:** మొత్తం రాష్ట్ర బడ్జెట్ లో 10 శాతం వ్యవసాయ రంగానికి కేటాయిస్తూ, వ్యవసాయానుబంధ రంగాలకోసం కూడా, ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్ ను ప్రవేశ పెడతాం .

- **పగటి పూట విద్యుత్:** వ్యవసాయ విద్యుత్ అవసరాలకు మొదటి ప్రాధాన్యతనిస్తాం. పంపు సెట్ల విద్యుత్ అవసరాలను సౌర విద్యుత్ తో తీర్చి, రైతులకు పగటి పూట విద్యుత్ సరఫరా చేస్తాం. రెండు సంవత్సరాలలో వ్యవసాయ పంపుసెట్లన్నిటినీ సౌర విద్యుత్ కు అనుసంధానిస్తాం.
- **రైతుల వద్ద వరి సేకరణ:** వరి ధాన్యాన్ని, రైస్ మిల్లర్ల దగ్గర కాకుండా నేరుగా రైతుల నుండి సేకరిస్తాం. రైస్ మిల్లర్ల ప్రయోజనాలను కాకుండా, రైతుల ప్రయోజనాలను కాపాడతాం.
- **౩౦ లక్షల మంది కౌలు రైతులకు గుర్తింపు, రుణాలు:** రుణ అర్హత గుర్తింపు కార్డుల ద్వారా ౩౦ లక్షల మంది కౌలు రైతులను గుర్తించి, వారికి రుణాలు, పంటల బీమా, సబ్సిడీలను అందిస్తాం . ఇందుకోసం బ్యాంకులకు కౌంటర్ గారంటీగా ౩౦౦౦ కోట్లు కేటాయిస్తాం .
- **మహిళా రైతులకు గుర్తింపు:** రుణాలు, సబ్సిడీలు, యితర ప్రయోజనాలు పొందేలా మహిళా రైతులకు గుర్తింపు యిస్తాం.
- **రైతు ఆత్మహత్యల నివారణ పథకం (సంక్షోభ ప్రాంతాలకు ప్రత్యేకంగా):** ఆంధ్ర ప్రదేశ్ లో వ్యవసాయ సంక్షోభ ప్రాంతాలుగా గుర్తించబడిన 16 జిల్లాలలో వచ్చే 5 సంవత్సరాలలో 1600 కోట్లు ఖర్చుతో ప్రత్యేక పథకం అమలులోకి తీసుకువస్తాము.
- **రైతు సేవాకేంద్రాలు:** ప్రతి 5 గ్రామాల మధ్య, లేదా ప్రతి ౩౦౦౦ ఎకరాలకు ఒక చోట, రైతు సేవా కేంద్రాలు నెలకొల్పుతాం. వ్యవసాయ,అనుబంధ రంగాల,యితర సేవలన్నీ ఒకే చోట వ్యవసాయదారులకు అందుబాటులో ఉండేలా చూస్తాం.
- **వాణిజ్య ఒప్పందాలు, WTO, ఎగుమతి దిగుమతి విధానాలు** రైతులకు అనుకూలంగా రూపొందిస్తాము.
- వ్యవసాయంలో కార్పొరేట్ల పెత్తనం కాక రైతు ప్రయోజనాలు నెరవేరే విధానాలు రూపొందించి అమలుపరుస్తాము.
- **రైతు ఆత్మహత్య బాధిత కుటుంబాలకు ఆసరా:** ఘటన జరిగిన ౩ నెలల లోపే విచారణ పూర్తి చేసి అర్హులకు ౩ లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లిస్తాం. ఆత్మ హత్య నివారణ చర్యలు చేపడతాం.

## ౩. భూమి,నీరు

- **జల యజ్ఞం**పై హై కోర్ట్ సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ చేయించి సమీక్షిస్తాం. ఇదివరలో ఉన్న ప్రభుత్వాలు, 60,000 కోట్లు ఖర్చు చేసి, అతి కొద్ది ఆయకట్టు కు మాత్రమే నీరందించారు. ఆచరణ సాధ్యమైన ప్రాజెక్టులను ముందుగా చేపట్టి,నిర్దిష్ట కాల పరిమితిలో పూర్తి చేస్తాం.
- **చెరువుల వ్యవస్థ**ను పునరుద్ధరిస్తాం. చిన్న నీటి పారుదల వ్యవస్థకు అధిక నిధులు కేటాయిస్తాం .
- **వర్షాధారిత ప్రాంతాలలో** కనీసం ఒక్క పంట చేతికి వచ్చేంత రక్షిత నీటి పారుదల వ్యవస్థను ఏర్పరుస్తాం.
- **సమగ్ర భూ సర్వే, భూ రికార్డుల సవరణ:** వాస్తవ సాగుదారులను, భూమి యజమానులను గుర్తించేందుకు సమగ్ర భూ సర్వే నిర్వహిస్తాం. భూమి రికార్డులను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో నిర్వహిస్తాం. సంరక్షిస్తాము.
- **మహిళారైతులకు పట్టాలు:** ప్రస్తుత భూమి వినియోగం,వారసత్వ చట్టాల ఆధారంగా మహిళలకు భూమి పట్టాలు యిచ్చి, రైతులుగా గుర్తిస్తాం.

- **భూసేకరణ:** 2011 సెప్టెంబర్ 7 నాటికి ఆమోదించిన అన్ని అభివృద్ధి ప్రాజెక్టుల భూ సేకరణకు సంభందించిన కొత్త భూసేకరణ చట్టాన్ని అమలు చేస్తాం.
- వ్యవసాయ భూమిని వ్యవసాయేతరులు కొనకుండా నిషేధం విధిస్తూ మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల అవలంబించిన తరహాలో నియంత్రణా చట్టాలు తీసుకు వస్తాం .
- **భూముల పంపిణీ:** కోనేరు రంగా రావు కమిటీ గుర్తించిన వివిధ రకాల భూములను, పేదలకు పంపిణీ చేస్తాం. అసైన్డ్ భూముల అభివృద్ధి,రక్షణ కోసం సమగ్ర చట్టం తీసుకు వస్తాం .

## 4. సుస్థిర వ్యవసాయం, సురక్షిత ఆహారం

- **సుస్థిర వ్యవసాయం:** వచ్చే మూడు సంవత్సరాలలో 50 శాతం సాగు భూమి విస్తీర్ణం లో తక్కువ ఉత్పాదకాలు వాడే సుస్థిర వ్యవసాయం అభివృద్ధికి కార్యక్రమాలు రూపొందిస్తాం. రాష్ట్రం లో సేంద్రియ వ్యవసాయ విధానాన్ని రూపొందించి, అమలు చేస్తాం .
- **వర్షాధార వ్యవసాయం:**మెట్టు పంటల ప్రోత్సాహం, పశు సంరక్షణ, రక్షిత సాగునీరు, నీటి సంరక్షణ కోసం ప్రతి సంవత్సరం 500 కోట్లు కేటాయించి, వర్షాధార వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తాం.
- **ఆదివాసీ వ్యవసాయం:** పశు సంరక్షణ, ఔషధ మొక్కలు, అటవీ పంటలు, సేంద్రియ వ్యవసాయ విధానాన్ని ప్రోత్సహించి అటవీ /ఆదివాసీ వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తాం .
- **పంటల సరళిలో మార్పు:** వరి, పత్తి, వేరు శనగ లాంటి 2-3 పంటలే కాకుండా స్థానిక పరిస్థితులకు అనుగుణమైన వివిధ పంటలను పెంపొందిస్తాం. ఆయా పంటలను ప్రోత్సాహిస్తూ, మద్దతు వ్యవస్థలను ఏర్పాటు చేస్తాము.
- **జీవభద్రత:** జన్యు మార్పిడి పంటలు, పురుగు మందులు, యితర సాంకేతికాలను నియంత్రించేలా బలమైన జీవ భద్రతా చట్టాన్ని తీసుకు వస్తాం.

---

**వివరాలకు: విస్సా కిరణ్ కుమార్, 9701705743; kiranvissa@gmail.com**

Aam Aadmi Party, 201,Pavani Avenue,Next to Villa Marie College,RajBhavan Road,Hyderabad-82